బ్రా హుక్కు వీపు మీద సరిగ్గా పట్టక పర్యాయి ఆవిడ అవస్థపడుతున్నవేళ. మధ్య నున్న సందులోంచి, సరిగ్గా వెయ్యనికిటికీ రెక్కల ఖాళీలోంచి, ఇవతలింటి మగబుద్ధి గుడ్లప్పగించి సొటసొలు మింగుతున్న వేళ.

"దొరికిందండోయ్, దొరికింది!" అని కనకరత్నం హఠాత్తుగా అరచింది! ఆవిడ ఉలిక్కిపడి ఇటు తిరిగింది. తన్నెవరో గుర్తించడం గమనించింది, పైట నిండుగా కప్పుకుని పక్క గది లోకి తప్పుకుంది.

సుబ్బరాజు మనసువిలవిల లాడింది. ఇంతసేపై ఊపిరి బిగబట్టిన మధుర దృశ్యం చేజారినట్లు చేసిందే, పాలక దొరసాని ఘోటుకీ, గీన్నా దుర్గమ్మకొండ ఎక్కించి, దొర్లించ! అని పెళ్ళాన్ని కసిదీరా తిట్టుకున్నాడు. అయితే పైకి తేలకుండా పైపైకి చేరుకోడం ఎలగో ప్రాక్టీసుచేసి ఫలితాన్ని కొల్లగొట్టడం నేర్చుకున్న పండితుడు ఆయన. చాత కాని దంటూ ఉంటే మళ్ళుతున్న వయసుని వెనక్కి మళ్ళించ లేకపోడమే. జుట్టుకి రంగూ బుగ్గలకి క్రీమూ ఎంతగా పూసినా ఛక్కకింద మచ్చలు దాగడం లేదు ముసపట్లా పై ఆటలకి లైన్ క్లియర్ అవడం కొంత కష్టంగానే ఉంది. వయసు మళ్ళిన ఆడాళ్ళయితే బాగా ముస్తాబయి ఆలా అద్దం వైపు చూస్తూ ఎంతసేపయినా ఉండి పోగలరు. ప్రతి ఓంబం చూసుకొనే మనసు పడి మరులు కొన గలరూ వాళ్ళు. మగాళ్ళకి అలా ఎలా కుదురుతుంది! మూహో పురుషార్థం లోనే కదా, చచ్చేదాకా అతగాడు నాలుగోది అందుకోవాలని తహతహ లా డే ది! పక్కింటి ఇవతలి గదిలోకి ఓ కొత్త నర్సమ్మ అద్దెకి దిగిందని తెలిసిందగ్గిర్నుంచి సుబ్బరాజు మనసు మరీ మారాం చేస్తోంది. ఆవిడకి ముప్పై అయిదో ఉంటుచ్చు. నలుపూ. తగు మాత్రం లావు కూడాను. ఏం చేస్తాం, ఎడ్జస్ట్ మెంట్ లోనేకదా ఎనిమిదో హెవెను ఉందంటారు! ఈ వయసులో తనకి మరీ "లావాక్కింతయులేదు" అనిపించే మైత్రీగెలు ఎక్కడ దొరుకుతాయి!

కనకరత్నం మాత్రం కూచున్న చోటునుంచి కదల్లేదు. కదిలినా లేచినా ఆయాసం వస్తుందని ఆవిడ అనుమానం అలాగని యాక్టివిటీ తక్కువనుకునేరు. సుబ్బరాజు రిటైరు అయ్యాక, ఒకేసారి చేతికందిన పెద్దమొత్తం ఆ యింటికయిన అప్పుతీర్చడానికే సరిపోయింది. వాళ్లాయనది పింఛను అందుకునే ఉద్యోగం కాదు. ఇల్లుకూడా కనకరత్నం పేరనే ఉంది. పై ఊళ్ళలో స్థిరపడిన ఇద్దరు మగపిల్లలూ డబ్బు నెలనెలా ఆవిడపేరనే పంపిస్తారు ప్రస్తుతం దేనికయినాసుబ్బరాజు పెళ్ళాముందు చెయ్యిజాచవలసిందే

మొదట్నుంచీ సుబ్బరాజుది ఒకరికి నొప్పి కలగకుండా తనకి కావలసింది చేసుకుపోయేరకం. ఈ ప్రపంచం కొన్ని నీతులకీ నియమాలకి కట్టుబడి ఉందనే భ్రమకి అతనెప్పుడూ లోనుకాలేదు. తనకి తోచింది పదిమందికి ప్రచారంచేసి టైము వేస్టుచేసుకోడం అతనకి నచ్చదు. తనకి దైహిక వాంఛలు ఎలావుంటాయో అలాగే ఎదుటివారికి ఇంకోరకం మానసిక కావసారాలు వుండొచ్చు. దేన్నైనావా కేష్




అవసరాల రామకృష్ణారావు

చేసుకోగలగడంలోనే అతనికి కైవల్యం కనిపిస్తుంది.

కనకరత్నం కూడనే మనిషేగాని ఊరికే ఊరుకొనే మనిషికాదు. అక్కణ్ణుంచే ఎంతటి ఉద్రేకాన్నయినా ప్రవహింప చేయగలను. ఇన్నాళ్ళూ చాకిరీ చేసిచేసి అలిసిపోయింది. అందుకనే "అలి" చిప్ప అన్నారేమో! కళ్ళమీదకి కళ్ళజోడు దిగిం దగ్గర్నుంచీ ఆవిడకి చదవాలనే కోరికతగ్గి, రాయాలనే తపన పెరిగిపోయింది. భర్త ఇచ్చే ప్రోత్సాహంతో మరింత విజృంభించింది. కలం కాగితాలూ, ఆరోజు విడుదలయిన అన్ని తెలుగు పత్రికలూ ఆయన తెచ్చి ఎదురుగా బల్లమీద పెడతారు. ఆ యుద్ధ సామగ్రితో అక్కణ్ణుంచే సమస్త పురుషాహంకారాన్నీ చావుదెబ్బ తియ్యగలనని ఆవిడ దృఢవిశ్వాసం. అంతటి ఉత్సాహంతో పోయిట్రీలాంటిది తన్నుకురావడం ఆమెకి మధ్య ఎంత తృప్తినయినా ఇస్తోంది.


[illegible]ని పడేసిన కొడుకులు వచ్చినట్టు తల్లిరుణం తీర్చుకుంటున్నారు. వండి పడెయ్యడానికీ, బజారుపనులు చెయ్యడానికీ జీతగాళ్ళు వున్నారు. అవీ ఇవీ అందించడానికి కట్టుకున్న మొగుడున్నాడు. కనకరత్నం మగాడిమీద అక్షరాలా దాడి ప్రారంభించదా మరి! ఆ పూట ఆ ఆడపులి పులిద్రేకపు ఇది

దొరికిందంపోయ్ దొరికింది
అనాదినుండీ మగాడుచేసే
కిరాతకాలను సవాలుచేసే
కొత్తవిశేషం దొరికింది!

ప్రశంసాపూర్వకంగా చూస్తూ సుబ్బరాజు చప్పట్లు కొట్టేడు. శరీరావసరాలని ఆదుకునే ఎలాంటి పరిస్థితులకయినా అతను అలా సలాం చేస్తూనే ఉంటాడు. ఎవరికి కావలసింది వారికలా దొరికి అందరూ కులాసాగా ఉండడంకంటె ఎవరైనా కోరేదేముంటుంది! "ఆడదానికిజరుగుతున్న అన్యాయమా, పదికాలాలపాటు వర్ధిల్లుమా!" అని పాడుకుంటుంది అతని మనసెప్పుడూ. ఈ రచయిత అవడంకాదు గాని ఆవిడతోపాటు పత్రికలు చదువుతూ తెలుగు సినిమాలు చూస్తున్న అతనికి స్పష్టంగా బోధపడింది ఇదే. అదేమిటో తెలిసినా మానినా, దానివల్ల ఏ ఒక్కరూ ఎన్నాళ్ళయినా మానకపోయినా, తెలుగు రైటర్సుకి ఇంత తిండి పెడుతున్న ముడిసరుకు మాత్రం "ఆడదానికి జరుగుతున్న అన్యాయమే."

'తంజావులో దేవగాంధారి' అనే సీరియల్ వస్తున్న పత్రికని కనకరత్నం మొన్నటి స్టేషనుకి పరిగెత్తించి తెప్పించుకున్నది. మృత్యువుతో హోరాహోరీ పోరాడుతున్న ఇప్పటి వారంవారం వారం ధీరవనిత పాత్రల బ్లడ్ సర్క్యులేషన్‌తో పాటు ప్రతికల నెట్ సర్క్యులేషన్ పెంచింది' ఇదివరకు బాత్‌రూమ్‌కయినా ఒక్కత్తే వెళ్ళగల కనకరత్నం ఆ త్రీ సాహసం నెత్తుర్లోకి ఇంకి, ఇప్పుడు లేచి ఎలబడ్డాకయినా భర్త సాయం కోరుతోందనేది వేరే విషయం.

అంతేకాదు 'నవనారీ, సీతాజోహారు!' అనే పేరున ఈ మధ్య ఓ తెలుగు సినిమా విడుదలయింది. మాంగల్యాన్నీ మాతృత్వాన్నీ వాదని మానవతని రక్షించే మహోన్నత స్థాయికి ఎదిగించి ఇందులో నాయిక. సెక్సెన్ని నెత్తుర్లా పీల్చి విలువె




త్తుగా నిలిచిన ఓ కసాయి రాజకీయవాదిని పడమంచినో పేర్చేస్తుంది ఆ సాహసి. మీసాంతోపాటు గెడ్డాలు పెంచడంతో కూడా పోటీ పడుతున్న ఎంతటి మగధీరుడైనా ఆ వీరనారికి నీరాజనాలు అర్పిస్తున్నారు. ఓ సారి అదే సినిమాకి ఓ ఫ్రెండుతో వెళ్లాడు సుబ్బరాజు. ఆ ఫ్రెండు జీవితంలో ఓ నిమిషమైనా తను మగాడినని మరచిపోని రకం. అంతటి అహంకారీ ఆ హీరోయిన్‌కి జేజేలు పలికాడు. వాళ్లావిడ సినిమా నుంచి యింటికి స్వతంత్రించి రిక్షా చేయబోతే 'వెనక చెప్పేంత మొగుడు ఉన్నాడనుకున్నావా, చచ్చాడనుకున్నావా!' అని అంత మంది లోనూ ఫాడ్‌మని ఓ చెంపకాయ ఇచ్చుకున్నాడనేది అప్రస్తుతం.

'నాకెందుకీ సాయుధ పోరాటాలు? నా లాంటి వాడికి 'రసాయుధ పోరాటాలు చాలు' అనుకుంటాడు సుబ్బరాజు. 'ఆ కొత్త విశేషం ఏమిటో అడక్కుండా అలా కూచుంటారేం!' అంది కనకరత్నం తలని ఆలోచనలు చెదరగొడుతూ. 'అదే. కొత్త 'సంగతి' కోసం ఉవ్విళ్లూరుతోంది నా మనసు' అన్నాడు సుబ్బరాజు పక్కింటి వైపు దొంగచూపులు చూస్తూ 'ఇలా రండి నేను చెబుతా.' 'నాకు నచ్చినమే నచ్చు దారి చూపిస్తానని. ఇల్లాలే దేవత లాంటిదికదే అన్నారా అనుభవజ్ఞులు! అని దగ్గరగా వెళ్ళాడు. అతని చేతిని ఆప్యాయంగా తన చేతిలోకి తీసుకుంటూ అంది

'మీలాంటి చిత్రములూ, సహృదయులూ, ఆడదాని మనసు కనిపెట్టిన వారూ నూటికి ఒక్కరో ఇద్దరో ఉంటారు. అందరూ మీలాగే ఉంటే ఇలా ఎందుకు నాశనం అవును! అనాదిగుంది ఆడదాన్ని అతి నీచంగానే చిత్రిస్తున్నారు! ఎంతో ఆలోచించిన మనకు ఓ పాతశ్లోకంలోని పక్షపాత వైఖరి బయటపడింది. చూడండి 'మాతృదేవోభవ. పితృదేవోభవ. ఆచార్యదేవోభవ. అతిథిదేవోభవ' అన్నారు. తల్లినీ తండ్రినీ గురువునీ గెస్టునీ ఆకాశానికెత్తేరు. మొట్టమొదట ఆడదాని పేరెత్తితే అదే గొప్పని పొంగిపోయాను. అదాని-

సహా ఈ నలుగుర్లోనూ ఒక్కర్తే ఆడది. అంత అన్యాయమా! అంతేకాదు తల్లిదండ్రులకే తప్ప కట్టుకొన్న పెళ్ళానికేదీ ప్లేసు? గెస్టుగాడికంటె కనికష్టమై పోయిందా! దీనిమీద నేనో పెద్ద పరిశోధనా వ్యాసం లాంటిది సమర్పించ దల్చుకున్నాను. ఏమంటారు?'

'వేరే అనడానికి ఏముంది! అందర్నీ ఇన్నాళ్లపాటు పెడత్రోవ పట్టించిన పక్ష పాత సూక్తుల్ని జుత్తు పట్టుకు చిత్తు చేస్తున్నావు. హిస్టరీ అనే పదం 'హి' లో ప్రారంభమైందనీ అది మార్చాలనీ, 'హి' ప్నటిజమ్ కూడా పురుషులు స్త్రీలపైపనిన మాయాజాల పదమనీ వరల్డ్స్ విమెన్ లిబ్ వారు ఆందోళన చేస్తున్నట్టు వినికడి 'హి'స్టీరియాని మాత్రం మగవారికి ప్రత్యేకించారు కాబోలు. అవన్నీ ఎందుకు గాని ప్రస్తుతం నీకు కలిగిన సందేహం, ఇంత గొప్పదీ కొత్తదీ ఇదివరకు ఇంకొకరి కొచ్చినట్లు వినలేదు. కాలు కదపకుండా మట్లోకాలా గజగజ లాడిస్తుంది నీ అవలోకనం హేట్సాఫ్. అయాం ప్రౌడ్ ఆఫ్ యు'


మొగుడు పెదిమెల మీద బూరెలు వండేస్తూంటే పరవశిస్తూవింటూ అది పైకి తేలకుండా చిరుకోపం ప్రకటిస్తూ కనకరత్నం ఇలా అంది. "కబుర్లతో తృప్తి పడే మనిషిని కానండీ, నాకు కార్యాచరణ ముఖ్యం. పట్టదమైతే ఆయువు పట్టు పట్టాను గాని ఆ శ్లోకం ఎందులోదో ఏ సందర్భంలో ఉపయోగించ బడిందో ఆ వివరాలు నాకు తెలీవు'

'నీ విసయం చూస్తే ముచ్చట వేస్తోందే కనకం'

'అదిగో, అలాంటి పొగడ్తలే వద్దన్నాను. మళ్లీ కట్టేస్తాదేమో మీరు వెంటనే సెంట్రల్ లైబ్రరీకి వెళ్లండి. శాన్‌స్క్రిట్ సెక్షన్ గాలించండి. వీలయితే రిఫరెన్సు బుక్కు తీసుకురండి. అన్నట్లు అలాంటివి బయటకి ఇస్తారా?'

"రూల్సు ప్రకారం ఇవ్వకూడదుగాని పదో పాతికో మనది కాదనకుంటే అక్కడి అసిస్టెంటు కాదంటాడంటావా?'

"అయితే ఇంకా చూస్తారేం, స్పీడప్ ఇదిగో తాళాలు. ఎందుకేనా మంచిది రెండు ఏభై రూపాయిల నోట్లూ. వేరే ఓ ఏభై చిల్లరా పట్టికెళ్లండి - ఆటోలోనే వెళ్లండి. కష్టార్తి పడకండి. మీ ఆరో



గర్వం మాత్రం ఏం బాగుంది. గనక!"

సుబ్బరాజు ఆటో హాస్పిటల్ వైపు పూర్తిగా డైరెక్ట్ చెయ్యకుండానే దార్లో నర్సమ్మ ఎదురైంది నడిచి వస్తూ. ఆటో ఆపించి.

"మీ పక్కింటి వాణ్ణి, గమనించే ఉంటారు" అని పరిచయం చేసుకుని అటూ ఇటూ చూసి స్వరం తగ్గించి "మీలాంటి అందగత్తెలు ఇంతగా రోజంతా పనిచేసి అలిసిపోయి నడిచి రావద ముండే..." అని ఇంకా ఏదో అనబోతే నిద అందుకుని "...ఏంచేస్తాం అన్నీ తెలిసినా ఇరుగూ పొరుగూ పెద్ద మనుషులు తమకేం పట్టనట్లు ఊరుకుంటే" అంది.

చాలు. సస్పెన్స్ తెగిపోవడానికి టెన్షన్ పెరిగిపోవడానికి ఆ మాత్రం హింట్ చాలు. చెయ్యి అందించి ఆటోలోకి దారి చూపాడు. ఇంకో పావుగంటకి హోటల్ "సుఖసీమ" ఎయిర్ కండిషన్ గదిలో అదే చెయ్యి అందించి గుండెల మీదకి లాక్కున్నాడు.

ఆ వేళకి అదే కుర్చీలో కనకరత్నం కునికిపాట్లు పడుతూవుంది. ఉపనిషత్తులు వెలసిన కాలంలో, శిష్యుల్ని కన్నబిడ్డల్లా పేషర్లు చూసుకునే గురుకులాలలో, భార్యా ముగా తేవాచేసుంటా చేస్తుకున్నస్తూడెం ద్వాక పెద్దలు చెప్పే ప్రథమ ప్రవచనం "మాతృదేవోభవ" అనీ చిన్నప్పిన్నరే కాబట్టి అందులో భార్య ప్రసక్తి ప్రశ్న ఉండదని. ఇదంతా ఏ లైబరీకీ వెళ్లకుండానే సుబ్బరాజుకి ముందే తెలుసు. కాని భార్యల అజ్ఞానాన్ని పోషించడమే భర్తల సౌఖ్యానికి పెట్టుబడి అని ఆ గసుసని ఎప్పుడో గ్రహించాడు. ●


# తెల్లమచ్చలకు చికిత్స



తెల్లమచ్చలు నయంకాని వేమీ కాదు. సకాలంలో సరైన చికిత్స చేస్తే మిగిలిన జబ్బులలాగే ఇది కూడ నయంచేయొచ్చు. మా నిరంతర పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చ (బొల్లి)ను నయం చేయటంలో మేము విజయం సాధించాం. ఈ మందు ఎంత శక్తివంతమైందంటే ఎంత వేగంగా తగ్గిస్తుందంటే—ఉపయోగించిన వెంటనే చర్మం రంగు మారటం ప్రారంభిస్తుంది, కుదుళ్ళను నాశనం చేస్తుంది. మరియు చర్మం యొక్క సహజరంగును త్వరగా పునరుద్ధరిస్తుంది ఇతర వైద్యులతో మీరు విసిగిపోయివుంటే మా మందును ఒక్కసారి వాడినంతనే మీకు తృప్తి కలుగుతుంది మీ జబ్బును గురించిన పూర్తి వివరాలు వ్రాసి మా ఉచిత సలహాను అడగండి.



**SHRI AYURVEDIC PHARMACY (J.M)**
**P.O. KATRI SARAI (GAYA)**